
కథ



# అమ్మ

హరిప్రియా కరనం

నాకు చాలాకాలంగా కథరాయాలని ఆశ. ఇతివృత్తం ఆలోచించాలి. సామాజికస్పృహ వుండాలి. నిజజీవితానికి దగ్గరగా వుండాలి. ఎలాగైనా కథ రాయాలని సంకల్పించా. ఇతివృత్తం "అమ్మ." అవును, బాగా స్ఫురించింది.

'అమ్మ' వున్న ఇల్లు స్వర్గం, అమ్మ మనసు అమృతభాండం. అమ్మ ప్రేమ అనవరతం. అమ్మ ఒళ్లో తల ఆన్చితే స్వర్గం ఇంకెక్కడా లేదు. అది అమ్మ ఒడే. ఇంత అనురాగమయి అయిన అమ్మ ఉన్నవారంతా చిరంజీవులే!

ఇద్దరక్కయ్యలు, అన్నయ్య, తరువాత నేను. తెల్లవారింది మొదలు ఆఫీసు, కాలేజీలకు వెళ్లే హడావిడే. నాన్న ప్రభుత్వోద్యోగి. పాపం అమ్మ, ఇల్లు ఎలా సర్దేదో, తెల్లవారింది మొదలు వండడం, టిఫిన్ బాక్సులు సర్దడం, నాయనమ్మ సేవలు, అలా విశ్రాంతికి నోచుకోని జీవితం ఆమెది. ఇంటెడు చాకిరీకి అమ్మ అంకితమైంది. ఎవరి తాపత్రయాలు వారివి. అమ్మని గురించి ఆలోచించే వ్యవధి ఎవరికుంది? ఇల్లు సర్దుబాటు చేయటంలో చాలాసార్లు అమ్మా, నాన్నా గొడవపడేవారు. నాన్నయితే ఆఫీసుకి వెళ్లిపొయ్యేవారు. కాని పాపం "అమ్మ" కంట నీరు కుక్కుకుని, అలా వుండిపొయ్యేది. అన్నీ తెలిసీ, ఏమీ చేయలేని స్థితి మాది.

కాలం ఎవరి కోసమూ ఆగదు. ఎవరి సమస్యల్నీ ఖాతరు చెయ్యదు. ఇద్దరక్కయ్యల పెళ్లిళ్లు జరిగిపొయ్యాయి. అన్నయ్య ఉద్యోగరీత్యా బాంబే వెళ్లాడు. ఆర్థికంగా మా కుటుంబం చాలా కుంగిపోయింది. ఆ రోజుల్లో నేను ఐ.ఐ.టి. కోచింగ్‌లో చేరాను. ఆఫీస్ నుంచి అలసివచ్చిన నాన్న, కాఫీ కాయమంటే, "పాలు అయిపోయాయి" అనే అమ్మ, రాత్రి నేను చదువుకుంటూ వుంటే ఓ కప్పు టీ తెచ్చి పెట్టేది. "పాలెక్కడివమ్మా?" అందామనుకుని. అమ్మ బాధ పడుతుందని మానేసేవాడిని. రాత్రి 10 గంటలయ్యే సరికి అమ్మ శవంలా మారిపోయేది. నిద్ర పోతున్న అమ్మని జాలిగా చూసేవాణ్ని.

అమ్మానాన్నల ఆశీర్వాదమే కానీయండి, నా అదృష్టమే అవనీయండి, ఐ.ఐ.టి.లో 100వ ర్యాంక్ సాధించాను. ఇక ఆ రోజు నుంచి నాన్నకి నా గురించే టెన్షన్. చివరికి మా కెవ్వరికీ తెలియనియ్యక రిటైర్‌మెంట్ తీసుకొని, ఆ వచ్చిన పైకాన్ని ఫిక్స్‌డ్‌లో వేసి దాని మీద వడ్డీతో నా హాస్టల్ ఫీజు, బుక్స్, మెస్ ఖర్చులకు సరిపెట్టుకునేట్లు ఏర్పాటు చేశారు.

అలా నాలుగేళ్లు గిర్రున తిరిగాయి. మరో రెండేళ్లు జాబ్ చేస్తూ ఎమ్.ఎస్. కూడా చేశా. నాన్నకి కొంత డబ్బు పంపించే ఏర్పాటైంది. ఐఐటి ముద్ర వుండటం మూలాన, ఎమ్.ఎస్. చేసిన ప్రొఫెసర్ రికమండేషన్ మూలంగా, కష్టపకుండానే జాబ్ దొరి

"స్వార్థమా నా వీపు తట్టకు. నా వెంట పడకు, అమ్మానాన్నల్ని ఎలాగైనా ఒప్పిస్తాను నేను. యు.ఎస్.ఏ కి వెళ్లను" అనుకుంటూనే వున్నాను. కానీ, అమ్మా, నాన్నా మాత్రం నా విదేశప్రయాణసన్నాహాలు మొదలుపెట్టారు. నాన్నగారు నా వీసా పేపర్స్ అంతా ఆర్డర్‌లో పెట్టి, పాస్‌పోర్టు భద్రపరచి, "ఇదిగో, ఇవన్నీ జాగ్రత్తగా వుంచు" అన్నారు. అమ్మ ఆవకాయ, వడియాలు, అన్నంలోకి పొళ్లు, ఓ డబ్బాలో సర్ది, "ఆ ప్రదేశాలన్నీ అలవాటయ్యేదాకా ఇవి అలా ఉండనివ్వు"మంది. వీరికేమన్నా పిచ్చా, వీరి జీవితమంతా సర్దుబాటేనా? వారి కెలాగుందో కాని, నా మనసంతా గందరగోళంగా వుంది.

కింది యు.ఎస్‌ఏలో. కానీ అమ్మానాన్నల్ని వారి మానాన వారిని వదిలెయ్యటానికి నా మనస్సంగీకరించలేదు. "నాన్నా, ఇప్పుడు నేను విదేశీలకి వెళ్లటం అవసరమా?" అన్నా.

"చూడు సుధా! మా గురించి నీ భవిష్యత్తు పాడు చేసుకోకు. తల్లిదండ్రులుగా మా బాధ్యత మమ్మల్ని చెయ్యనివ్వు. నువ్వు వెళ్లాలి" అన్నారు. అక్కయ్యలూ, అన్నయ్యలూ కూడా కంగ్రాట్స్ చెప్పారు.

ఇలా వాదోపవాదాలతో రాత్రి చాలా సమయం గడిచింది. ఇక అమ్మా, నాన్నా నిద్రకు ఉపక్రమించారు. ఏం చెయ్యటమా అన్న ప్రశ్నలతో మనసు పరిపరివిధాల యోచిస్తోంది. అలా అలా నిద్ర లోకి జారిపోయాను.

"స్వార్థమా నా వీపు తట్టకు. నా వెంట పడకు, అమ్మానాన్నల్ని ఎలాగైనా ఒప్పిస్తాను నేను. యు.ఎస్.ఏ కి వెళ్లను" అనుకుంటూనే వున్నాను. కానీ, అమ్మా, నాన్నా మాత్రం నా విదేశప్రయాణసన్నాహాలు మొదలుపెట్టారు.

నాన్నగారు నా వీసా పేపర్స్ అంతా ఆర్డర్‌లో పెట్టి, పాస్‌పోర్టు భద్రపరచి, "ఇదిగో, ఇవన్నీ జాగ్రత్తగా వుంచు" అన్నారు. అమ్మ ఆవకాయ, వడియాలు, అన్నంలోకి పొళ్లు, ఓ డబ్బాలో సర్ది, "ఆ ప్రదేశాలన్నీ అలవాటయ్యేదాకా ఇవి అలా ఉండనివ్వు"మంది. వీరికేమన్నా పిచ్చా, వీరి జీవితమంతా సర్దుబాటేనా? వారి కెలాగుందో కాని, నా మనసంతా గందరగోళంగా వుంది.

అమ్మకి సడెన్‌గా గుండె పోటు వచ్చి, అంబులెన్స్‌లో అమ్మని ఆసుపత్రికి తీసుకెళ్లడం, అమ్మకి తక్షణం ఆపరేషన్ అవ్వాలని డాక్టర్లు చెప్పడం, నాన్న తన కన్నీరు ఆపుకుంటూ, నన్ను సముదాయిస్తున్నారు. నా గుండెల్లో గుప్పెడు ముళ్లు గుచ్చుకున్నాయి. ఆవేశం ఆపుకోలేక, "అమ్మా!" అని అరిచాను. నా గుండె ఆగిపోతుందేమో అన్నంత వేగంగా కొట్టుకుంటోంది. అమ్మా, నాన్నా నన్ను కుదిపేస్తూ, "ఒరేయ్ సుధా! ఏంట్రా ఆ అరుపు, ఆయాసం? లేలే!" అంటూ లేవగొట్టారు. "ఒళ్లంతా చెమటలేంటి? భయపడ్డావా?"

కళ్లు తెరిచా, భళ్లున తెల్లవారింది. ఓహ్ కలా? బ్రతుకుజీవుడా అనుకున్నా. నాన్న నవ్వుకుంటూ వెళ్లిపోయారు. అమ్మ ఒళ్లో తల పెట్టుకు పడుకున్నా. ఎంత ఓదార్పుగా వుంది! అమ్మని వదిలి, దూరంగా, 'ఛీ! పాడు బతుకు!' అనుకున్నా.

నా మనసు ఓ నిర్ణయానికి వచ్చింది. గబగబ లేచా. బ్రష్ చేసుకున్నా, స్నానం చేసి దేవుడికి దండం పెట్టా. అమ్మ కాళ్లకి దండం పెట్టా.

"ఏంట్రా విశేషం?" అంది అమ్మ.

"ఉందమ్మా విశేషమే" అంటూ నా రూమ్‌లోకి వెళ్లా. వీసా, పాస్‌పోర్ట్ అన్నింటినీ కసిగా చింపేసి అమ్మ కాళ్ల దగ్గర పడేశా. అమ్మ అయోమయంగా, "ఏమండీ!" అంది గట్టిగా. "సుధా, ఏంట్రా ఈ వెధవ పని?" అన్నారు కోపంగా.

"సారీ నాన్నగారూ, నేను విదేశాలకు వెళ్లట్లేదు. నాకు ఉద్యోగం ఇక్కడ కూడా దొరుకుతుంది. నాన్నగారు మిమ్మల్ని వదిలి నేనెక్కడికి వెళ్లట్లేదు" అన్నా.

"అమ్మ ఇన్నేళ్లూ మా కోసం, తనదైన ఆలోచనంటూ లేకుండా, సర్వం మా కోసం త్యాగం చేసిన త్యాగమూర్తి. ఆ త్యాగమూర్తిని సేవించుకునే అవకాశాన్ని దూరం చేయకండి నాన్నగారూ! గతం మరచిపోదాం. నేనిక్కడే ఉద్యోగం చూసుకుంటాను. నేనున్నచోటే మీరుండాలి. అమ్మ చేతివంట కమ్మదనం నాకే కావాలి. ఎంత స్వార్థం నాలో వుందో చూశారా?" అన్నా.

"సుధా! ఇదే నీ నిర్ణయమైతే, ఇంతటి గొప్ప మనసు నీకుంటే మాకింకేం కావాలి నాన్నా?" అంటూ కౌగలించుకొన్నారు.

నాకు కొండెక్కినంత హాయిగా వుంది. అమ్మ చాటుగా వెళ్లి కళ్లు తుడుచుకొంది.

"అమ్మా!" అన్నా.

"ఆనందబాష్పాలురా నాన్నా!" అంటూ నా రెండు చేతుల్నీ తన చేతుల్లోకి తీసుకుంది.

నేను దేన్ని జయించాను? ఒక్క నిముషం ఆలోచించనీయండి. అమ్మానాన్నల ప్రేమను.

ఓహ్ థాంక్ గాడ్! ముగ్గురి ముఖాల్లో ఏదో తృప్తి. అందరూ నవ్వుకున్నాము.

